


# మిథ్యా

పి. కృష్ణమూర్తి

"అరరే! ఎంతపెద్ద బిల్డింగో! ముందర పచ్చగా అందమైన లాను .. మధ్యలో క్రోటను మొక్కలు ... బిల్డింగు కట్టడం ముగియకపోయినా సిమ్మెంటు రంగుతో అద్భుతంగా వుంది. ఇంతకూ యిదేం బిల్డింగో నీకు తెలుసా?" ఆశ్చర్యపడుతూ రికావాలాను అడిగాడు హర్షవర్ధన్.

సాయంకాలం కావడంవల్ల వాతావరణం చల్లగానేవుంది. అయినా రిక్షావాలా చెమటలు క్రక్కుకుంటున్నాడు. తొక్కుతూనే ఓ సారి అటువైపుకు తిరిగి చూశాడు. "ఇదా! ఇది ఇఓ ఆఫీసు సార్! దేవస్థానం వాళ్ళది" అన్నాడు.

"మునుపిదంతా పేద్ద ప్లేగ్రౌండు. మధ్యలో ముళ్ళ చెట్లు. ఈ భవానీ నగరునుండీ ఆ క్వార్టర్సుకు వెళ్ళేటందుకు ఒక కాలిదారి గూడావుండేది ఈ .. అయిదేళ్ళయిపోయింది ఎంత మార్పు! తిరుపతి ఈ అయిదేళ్ళలోనూ ఎంతగా పెరిగిపోయిందో! ఊహించడానికే వీలుగాకుండా వుంది .. స్వగతంలా గొణుకున్నాడు హర్ష

కొండపైకి వెళ్లే బస్సులతోనూ, దిగే బస్సులతోనూ రోడ్డు అదిరిపోతోంది. సాయంకాలం షికారుకెళ్ళే వాళ్ళతోనూ, బజారు పనులకై వెళ్ళివచ్చేవాళ్ళతోనూ రోడ్డు కిటకిటలాడిపోతోంది. మధ్య రిక్షా గంటల చప్పుడు. రిక్షా మంగలవాడి బావి దాటి ముందుకు పరుగెడుతోంది.

ఉన్నట్టుండి "ఏయ్ రిక్షావాలా యిక చాలే! ఆపాపు" హర్ష

రిక్షావాలా విస్తుపోయి వెనక్కు తిరిగి ప్రశ్నార్థకంగా చూశాడు.

రిక్షా ఆగడమే తడవుగా క్రిందికి దిగేసి, జేబులోంచి మనీపర్సు పైకి లాగి, అందులోంచి అయిదు రూపాయలనోటు పైకితీసి రిక్షావాడి చేతిలో వుంచేసి ముందుకు నడిచాడు హర్ష.

గమ్యం చేరకముందే దిగేసినందుకు అతడివైపు వింతగా చూస్తూ "చిల్లరలేదు సార్!" అన్నాడు రిక్షావాలా.

అతడు తిరిగి చూడలేదు. నడచిపోతూనేవున్నాడు. రిక్షావాలా వెనక్కు మళ్ళాడు.

రోడ్డు కిరువైపులా చూస్తూ నడుస్తున్నాడు హర్ష.

కుడివైపున పాడుబడిన గుడి అలాగే పాతజ్ఞాపకంలా నిలిచివుంది. దానిచుట్టూ పెరిగిపోయిన పొదలు

**మిత్రవింద తనదైవుంటే ఆమెపై తనకున్న ప్రేమ సన్నగిల్లి వుండవచ్చు. కాబట్టి ఆమె తనకు లభించకపోవడం వల్లనే ఈ ప్రేమ శాశ్వతత్వాన్ని పొందివుంటుంది. లభించివుంటే యాంత్రికమైన జీవనపోరాటంలో ప్రేమ మృగ్యమైపోయేది....**

ఆ జ్ఞాపకాలు దాటుకున్న తరువాత ఎదురైన అనుభవాల్లావున్నాయి

ఎడమవైపు చూడముచ్చటైన బొమ్మరిండ్లలాంటి యిండ్లు. దూరముగా అలిపిరి గాలిగోపురం హుందాగా నిలచివుంది ముక్కుసూటిగా చూస్తుంటే కపిల తీర్థం ముందు ఇంద్రధనుస్సులా వంగిన ఆర్చి స్వాగతం పలుకుతోంది.

ప్రక్కన పట్టు చీరల రెపరెపలు వినిపించాయి. ఉలిక్కిపడి ప్రక్కకు తిరిగాడు. ఒక పడుచు జంట. ఆమె చేతిలో పూల సజ్జ అతడి చేతిలో చిన్న ట్రాన్సిస్టరు. అది మ్రోగుతోంది. అయినా వాళ్లు దాని గోడు ఆలకించడంలేదు. ఆవిడ అతడివైపు తిరిగి మెల్లగా ఏదో చెబుతోంది. అతగాడు చిరునవ్వులు చిందిస్తున్నాడు.

'తన ప్రక్క యిప్పుడు 'మిత్రవింద వుంటేనో' అనుకున్నాడు హర్ష.

మిత్రవింద అతడికి గుర్తురావడము అదే మొదటిసారి గాదు అసలు అతడామెను మరచిపోయాడనిఅనుకోవడమే పొరపాటు. స్నేహితులతో ఒళ్ళు మరచిపోయి కబుర్లు చెప్పుకున్న తరువాత, ఆప్తులతో ముచ్చటించుకున్నతరువాత ప్రస్తుత లోకాన్ని మరిపింపజేసి మరోలోకంలోకి ప్రవేశపెట్టే లలితకళల కౌగిలిలో కాస్సేపు పవళించిన తరువాత అతడు వులిక్కిపడి, వెంటనే తేరుకొని "అరరే! మిత్రను ఎంత సేపు మరచిపోయాను' అనుకుంటూవుండేవాడు.

ఇప్పుడు తాగినమధువువల్ల కలిగే మత్తు మరో గంట సేపటికి తగ్గిపోతుంది. గంటకు గాకపోతే మరో రోజుకు తగ్గిపోతుంది అంతకంటే మత్తయిన మధువుండదు. కానీసంవత్సరాల తరబడీ మత్తును కలిగించగల మధువొకటుంది దాని పేరు ప్రేమ. ప్రేమ ఫలిస్తే ఆ మత్తు తగ్గిపోతుంది. ఫలించకపోతే మనసున్నంతవరకూ మత్తు పెరుగుతూనే వుంటుంది.

మిత్రవింద అతడికి దోసిళకొద్దీ ప్రేమను పంచిపెట్టింది. ఆ మత్తులో అతడు ఒళ్ళు మరచిపోయినప్పుడు నీడలా జారిపోయింది. తరువాత అతడికి మిగిలిందేమిటి ? ఆవిడతో గడిపిన క్షణాలు వేటకుక్కల్లా వేటాడుతుంటే తన దురదృష్టానికై చింతించడం.

మిత్రవింద తనదైవుంటే ఆమెపై తనకున్న ప్రేమ సన్నగిల్లి వుండవచ్చు. కాబట్టి ఆమె తనకులభించకపోవడంవలనే ఈ ప్రేమ శాశ్వతత్వాన్ని పొందివుంటుంది లభించివుంటే యాంత్రికమైన జీవన పోరాటంలో ప్రేమమృగ్యమై పోయివుండవచ్చునన్న అనుమానం హర్షకు లేకపోలేదు.

దగ్గరకి రానురానూ జలపాతపు హోరు పెరుగుతూవుంది. చెప్పాల్ని ఓ కొబ్బరికాయలమ్మే అంగడి ముందు వదిలేసి ముందుకు నడిచాడు.

మెట్లు దిగుతూనే ఓ మండపం. ముందుకు చూస్తే కోనేరు పైకి చూస్తే కొండరాళ్లను త్రోసుకొని ముందుకొస్తున్నట్లుగా కనిపించే జలపాతం. వెనక్కూ ముందుకూ చూడకుండా ముందుకు దూసుకొచ్చే యవ్వనంలాంటి జలపాతం.

ఒక తెలియని పిచ్చి ఆవేశం ఈ జలపాతాని కెందుకో ? మండపం చివరకొచ్చి ఓ స్తంభాన్ని ఆనుకొని కూర్చున్నాడు.

దాదాపు అయిదేళ్ళ క్రితం ఒక నాడు ...

అదే స్తంభందగ్గర అలాగే ఒరిగి కూర్చుని జలపాతం చేస్తున్న నాట్యాన్ని వీక్షిస్తున్నాడు హర్ష

"తిరుపతిలో చాలా గుడులూ గోపురాలూ కృష్ణ దేవరాయలు చెక్కించాడట! మరైతే జలపాతాన్ని చూస్తూ నిశ్చేష్టుడైపోయిన ఈమనిషి బొమ్మనుగూడా ఆయనే చెక్కించాడంటావా హేమా ?" అంటూ అడిగిందో గొంతు

సమాధానంలా జలతరంగిణులు మ్రోగినట్లు అమ్మాయిల కిలకిలా రావాలు మ్రోగాయి.

అతను వులిక్కి పడ్డాడు

ప్రక్కకు చూశాడు.

మిత్రవింద, హేమ, మాధురి, పద్మాళ, అన్నపూర ..... యింకా కొందరు అమ్మాయిలు....అందరూ తనక్లాస్మేట్లే !

'ఈమనిషి శిల్పాన్ని చెక్కిందెవరో నిర్ధారణగా చెప్పలేంగానీ ఆ అమ్మాయి శిల్పాన్ని మాత్రం అమర శిల్పి జక్కనే చెక్కివుంటాడు. లేదంటే చిన్న అనుమానం. బేలూరులో వుండాల్సిన శిల్పం యిక్కడి కెందుకొచ్చిందో తెలియడంలేదు..." అన్నాడు.

"ఆ అమ్మాయిలు అంటే ఎవరండీ బాబూ ! మేమిక్కడ దాదాపు డజనుమంది వున్నాం. మరైతే యిందులో జక్కన శిల్పమెవరు ఎవరో?" అంటూ ప్రశ్నించిందో అమ్మాయి.

"నన్ను శిల్పంగా మార్చిన శిల్ప సుందరి...."

"నిజమేనేవ్! ఈరోజు మిత్రవింద జక్కన శిల్పంలాగే వుంది..." అంది ఓ కిలకారి.

అందరూ మిత్రవింద వెపు చూశారు.

"అవునవును. పెళ్ళికూతుర్లా నగలు దిగేసింది గూడా!"

"చాల్లేవే! గదిలో అన్నీ పెట్టుకోమని పోరు పెటింది నువ్వేగదూ !" విసుక్కుంది మిత్రవింద.

తన కామెంటుకు ప్రతిగా ఓ కామెంట్ విసిరేసి చివరకు తన స్నేహితురాళ్ళ దగరే ఎగతాళి పట్టించిన హర్షను ఎలాగైనా చిత్తు చేయాలనిపించింది త్రపెందకు.

"అవునండీ హర్షవర్ధన్‌గారూ మీరు పుడుతూనే అశోకుడు, బుద్ధుడు, బిందుసారుడూ అంటూ చారిత్రక పురుషుల పేర్లు చెబుతూ పుట్టారా ఏమిటి ? మీకు హర్షవర్ధనుడంటూ మీ అమ్మానాన్న నామకరణం చేశారు అంది.

"అవునవును, చక్కగా గుర్తు చేశారు. మీపేరు చక్కగా కుదిరింది. కాదంటే చిన్నమార్పు చేయాలంతే! మిత్రవిందలో 'వింద'ను లాగిపారేసి ముందుగా 'సంఘ'ను కలుపుకోండి. 'సంఘమిత్ర' సిలోన్‌లో బౌద్ధమత ప్రచారం చేసినావిడ పేరు గదుటండీ....మన మిద్దరమూ బౌద్ధులమే నన్నమాట. అబ్బా! అలా చెప్పండి ..," అన్నాడు హర్ష.

మాటలతోజయించలేనని తెలియగానే బుంగమూతి పెట్టి కూర్చొంది మిత్రవింద.

ఆమెను అలా చూడగానే అతడికి జాలేసింది.

"అదేమిటండోయ్ అప్పుడే అలా డీలా పడిపోతున్నారు. ఇలా రండి ఇక్కడో శాసనముంది. ఇది అచ్యుత దేవరాయల కాలంనాటిదని నా ఊహ...." అంటూ ముందుకు నడిచాడు హర్ష.

"హిస్టరీ స్టూడెంట్లయినంత మాత్రాన చెట్లూ, పుట్టలూ, గుళ్ళూ, గోపురాలూ. శాసనాలూ, లేఖనాలూ చూస్తూవుండాలని ఎక్కడయినా రాసిపెట్టి వుందా ఏమిటి? మేమిక్కడే జలపాతం చూస్తాం. మీరెళ్లి రండి" అంటూ కొందరాగిపోయారు.

ప్రాచీన శాసనాలను చదివి అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస గలిగిన కొందరు విద్యార్థినులు మాత్రం అతడిని అనుసరించారు.

క్లాస్మేట్సుగా ముఖపరిచయం మాత్రమేవున్నా వాళ్లిదరూ మరి కొంచెం ముందుకు అడుగేసి ఫ్రీగా మాట్లాడుకోవడానికి కారణభూతమైన సంఘటన అదే!

ఎదుటిమనిషిలో తనకు అవగతంగాని వింత ఆకర్షణ ఏదో దాగివుందని అనుకున్నప్పుడు ఆ వ్యక్తి వెంబడే తిరగాలనిపిస్తుంది. అవ్యక్తి ప్రతిమాటకూ, ప్రతిచర్యకూ తనే కేంద్ర బిందువు కావాలనిపిస్తుంది. అలాంటి ఆకర్షణ యిద్దరికీ కలిగినప్పుడే ప్రేమ జనిస్తుంది.

కాలేజీ లీజర్ అవర్సులో వాళ్లిద్దరూ దగరోని చెట్టుక్రింద కలుసుకుని క్యాంటీను కెళ్ళేవాళ్ళు. కానీ వాళ్ళ స్నేహం మరింత పెరగడానికి మూల కారణమైన సంఘటన మిత్రవింద పుట్టినరోజున జరిగింది.

ఆరోజు వుదయం మూడో 'అవరు' లీజరు. క్లాసురూం నుంచీ లైబ్రరీ కెడుతున్న హర్షను ఎవరో పిలిచారు. తిరిగి చూశాడు.

తల స్నానం చేసిన ముంగురులు ముఖంపైన దోబూచు లాడుతుండగా వాటిని సుతారంగా వెనక్కు నెటుకుంటూ నిలబడి వుంది మిత్ర. కటుకున్నది ఉల్లిపొరలాంటి రోజారంగు చీర. దానిపై తెలటి మలెపూల డిజైను. మెడలో ఒంటిపేట గొలుసు. గొలుసుకు చివర డైమండ్ ఆకారంలో డాలరు. గ్రీకు శిల్పంలాంటి పొడుగాటి అందమైన స్వరూపం.

"ఏమిటో విశేషం?" అన్నాడు హర్ష.

ఆమె ప్రశ్నార్థకంగా చూసింది.

"ఈరోజు ఎందుకో స్పెషల్‌గా కనిపిస్తున్నారు."

"స్పెషలేమీ లేదుగానీ, మీతో చిన్న పనుంది...."

"ఏమిటి?"

"సాయంకాలం కపిలతీర్థం రాగలరా?"

"ఎందుకు?"

"అడ్డుప్రశ్నలు వేయగూడదు రమ్మన్నాను. వస్తారా, రారా??"

"వస్తానన్నానుగదా! ఎందుకో చెప్పండి..."

"అక్కడే చెబుతాను. కపిలతీర్థం సాయంకాలం అయిదు గంటలు .. వెయిట్ చేస్తూ వుంటాను ..." ఆవిడ వెనక్కు తిరిగివెళ్ళి పోయింది

చెప్పిన మాటప్రకారం సాయంకాలం అయిదుగంటలకంతా కపిల తీర్థం చేరుకున్నాడు హర్ష.

గుడికి ప్రక్కగా, కోనేరు ప్రక్కన నిర్మించిన మండపానికి పెభాగాన పద్మదళాల ఆకారంలో నిర్మింపబడిన పిట్టగోడ పైన కూర్చుని వున్నారు కుర్రమ్మాయిలు. రోజా రంగుచీర కోసం వెదుకుతున్న అతడి కళ్ళు ఆ అమ్మాయిల దగ్గర ఆగిపోయాయి.

పైనుంచీ మిత్ర విందచేయి ఊపింది

హర్ష మెల్లగా కోనేరువెంబడి అవతలికి చేరి, మెటెక్కి వాళ్ళవైపు నడిచాడు.

పలకరింపుగా నవ్వాడు. తానూ అక్కడే కూర్చున్నాడు.

"ప్రసాదం తీసుకోండి" అంటూ ఓ కొబ్బరి ముక్క యిచ్చింది మిత్ర

కొబ్బరిముక్క తినబోతుండగా "ఆగండాగండి! మీరింకా దైవ దర్శనం చేసుకోలేదు గదా! రష్ లేదు. వెళ్ళి చేసుకొచ్చేయండి." అంది.

"అబ్బే! పర్వాలేదు లెండి" అంటూ తినేసేయ బోయాడు.

"పర్వాలేనిదేమిటి? ముందు వెళ్ళి దర్శనం చేసుకొని రండి .."

"నేనేమంత పెద్ద ఆస్తికుణ్ణి గాదు"

'నాస్తికుడు మాత్రం కాదు గదా!...."

"అయితే ఎవరైనా కంపెనీ యివ్వండి ..."

"దైవదర్శనానికి గూడా కంపెనీ గావాలా? రండి, వెడదాం" అంటూ పైకి లేచింది మిత్ర.

రష్ నిజంగానే లేదు

దేవుడికి నమస్కారం చేస్తూహర్ష వైపు చూసింది మిత్ర.

చేతులు కట్టుకున్నాడు. కళ్ళు సూటిగా గర్భగుడిలోని దేవుడి విగ్రహం వైపు చూస్తున్నాయి.

ఇద్దరూ బయటికొచ్చేశారు

"ఇప్పుడు చెప్పండి ఏమిటీ విశేషం? అడిగాడు.

"ఏమిటీ? మీకీ సంగతి తెలియనే తెలియదా? చంపేశారు. ఈ రోజు మా మిత్ర పుట్టినరోజండీ బాబూ!" అంది మాధురి

"నిజంగానే! ?"

"అవునండీ!"

"మరయితే మీరీ విషయం ముందుగా నాకెందుకు చెప్పలేదు?" మిత్రను నిలదీసి అడిగాడు హర్ష.

"ఎందుకు చెప్పాలి?"

"ముందుగా చెబితే .. ?"

"చెబితే... ?"

"మీసంగతి యిలాగాదు? ప్రొద్దున చెప్పివుంటే మీ సొమ్మేం పోయివుండేది ?"

"అరరే యింత మాత్రానికే అంత కోపమెందుకండీ బాబూ మీకు కోపం ముక్కు మీదే వుంటుందా ఏమిటి?" ఆమెకంగారు పడిపోయింది

"ఒక పని చేస్తాం మిత్రా! మేమిద్దరం అలా వెళ్ళి కోనేరు చుట్టూతిరిగొస్తాం. నువ్వింతలో పల హర్షవర్దన్ గారి కోపాన్ని చల్లార్చే ప్రయత్నం చెయ్యి" అంటూ స్నేహితురాళ్ళిదరూ వెళ్ళి పోయారు.

"ఇప్పుడు చెప్పండి ముందుగా ఎందుకు చెప్పలేదు ?"

"ఎందుకు చెప్పాలి ?"

"ముందుగా చెబితే ఏదయినా ప్రజంట్ తీసుకొచ్చేవాడిని. అయినా ప్రొద్దుటి నుంచే అనుకుంటున్నాను ఈ రోజు ఏదో స్పెషల్ వుందని నాదేమొద్దు బుర్ర."

"మీరు ప్రజంట్ తీసుకొస్తారనే చెప్పలేదు...."

హర్షకంగు తిన్నాడు. "ఏం? నాదగ్గర ఏమీ తీసుకోగూడదా?" అన్నాడు కోపంగా.

"అలా అని అన్నానా? పోనీ మీకు మరీ అంతగా యివ్వాలని వుంటే యిప్పుడైనా యివ్వండి .."

"ఇప్పుడడిగితే ఏమివ్వగలను"

"ఇప్పుడు మీ దగ్గరేమీ లేదేమిటి?" కొంటెగా చూస్తూ అడిగింది మిత్ర.

"ఏముంది చెప్పండి?" అరమయినట్టుగా అడిగాడు హర్ష.

"మీ జేబులో పెనా, మీముంజేతికి గడియారం, అదిగో-ఆవుంగరం ఏదో ఒకటి యిచ్చేయండి" పకపకా నవ్వేసింది మిత్ర విందచ.



౦ర

"మా నాన్న గొప్ప పండితుడు తెల్సా?" గర్వంగా అన్నాడు భుజంగం భార్యతో

"తెల్సు"

"ఎలాగ?" ఆశ్చర్యపోయాడు భుజంగం.

"ఏముంది? పండిత పుత్రా పరమ శుంఠః అన్నారుగా" ఠక్కున జవాబిచ్చింది భార్యామణి

జి. గోపీకృష్ణ (తణుకు)

"మీకు నవ్వులాటగా వుందేమిటి ?" అంటూ ప్రేలికున్న వుంగరం తీసి బొరపగా ఆమెచేయి నందుకొని, ఆమె విసుపడి చూస్తూండగా ఆమె ప్రేలికి అమర్చేశాడు.

తలపైకెతి ఆమె వైపు చూశాడు హర్ష.

ఆమె కళ్ళలో కంగారుతోకూడిన మెరుపు కనబడుతోంది

"అయిందా శాంతి" అన్నటుగా నవ్వాడు

"మీ చేయి బోసి పోయింది" అంది మిత్ర.

"పోనీ ... ఏం చేస్తాం.... నాచేయి బోసి పోగూడదన్న వుద్దేశం మీకుంటే ముందే చెప్పివుండేవారు. నేను మరో ప్రజెంట్ తీసుకొచ్చేవాడిని."

"సరే! తరువాతెప్పుడైనా తెచ్చి యివ్వండి మీ ప్రజెంట్...." అంటూ తీసి యివ్వబోయింది మిత్ర.

"నో! నో ఒకసారిచ్చింది తిరిగి తీసుకోగూడదు...."

"మరయితే ఓ పని చేయండి ... నా వుంగరం తీసుకోండి" అంటూ తన వుంగరం తీసి అతడికివ్వ బోయింది.

"నాకెందుకూ? నాకివాళ బర్త్‌డే గాదు.."


"పుట్టిన రోజుగాక పోతె తీసుకోగూడదా? ఆమె కోపగించుకునట్టుగా చూసింది.

"అదిగాదు...."

"మరేంగాదు.. చెయ్యిలా యివ్వండి" అంటూ అతడి చేయి

రహస్యం

-రామకృష్ణ






గొప్ప పుస్తకం?

ఒక విలేఖరి ప్రఖ్యాత రచయిత్రిని ఇంటర్వ్యూ చేస్తున్నాడు

"మీకు బాగా పేరుతెచ్చిన పుస్తకం ఏమిటి?"

నేను రాసిన 'వంటా వార్పు' అన్నదా ప్రఖ్యాత రచయిత్రి వెంటనే

జి గోపీకృష్ణ (తణుకు)

నందుకొని ఉంగరం తొడిగేసింది మిత్ర

"ఇప్పుడు మీరు చేసిన పని అర్థమేమిటో తెలుసా?" చిరునవ్వు నవ్వుతూ అడిగాడు హర్ష.

మిత్రవింద ముఖం కుంకుమతో పోటీ పడింది

హర్షను మరోమాట మాటాడ నివ్వకుండా మిత్రవింద స్నేహితురాళ్ళిద్దరూ కిల కిల మంటూ వచ్చేశారు

ఒకరి హృదయం మరొకరికి అంకితమైపోయిన తరువాత ప్రేమికుల చేష్టలు వాళ్ళదృష్టిలో మధురానుభవాలుగానూ, వాళ్ళను పరిశీలించే వాళ్ళ దృష్టిలో పిచ్చి పనులు కనిపిస్తాయి.

హర్ష స్మృతి పథంలో అలాంటి మధురానుభవాలు కోకొల్లలు.

సంజె చీకటి ముసురుకుంటూ వుండగా ప్రక్క ప్రక్కనే నడుస్తూ కబుర్లు చెప్పుకోవడం, ఆరు గంటలకంతా హాస్టల్లో ప్రజెంట్ తీసుకుంటారన్న భయంవున్నా మిత్రవింద తనను వదలేక అరగంట ఎక్కువగా గడిపి, తరువాత విడువలేక-విడువలేక వెళ్ళడం. రష్ ఎక్కువగా లేని సినిమాహాల్లో నైతే బాగా కబుర్లు చెప్పుకోవచ్చని వెతికి వెతికి పనిరాని పాత సినిమాకెళ్ళడం. హిస్టారికల్ టూర్‌లో తాను రామప్పగుడిలో నగ్న సుందరిని తీక్షణంగా చూశాడన్న కోపంతో ఆవిడ తనపై అలగడం. ఔరంగాబాదులో బీబీకామగార్‌లో ఆమె అతడి చెవిలో 'బీబీ ధన్యురాలుగాదూ!" అనిచెప్పడం. ఒకటా రెండా? ఎన్నని చెప్పడం!

ఆ రోజుల్లో జరిగిన ప్రతి చిన్న సంఘటనా అతడికి బాగాగుర్తే

అదో పిచ్చి ఆవేశం వెర్రివుద్రేకం

ఆమతులోని మనుషులకు స్పృహ తెప్పించే ఔషధం పెండ్లి

హర్ష మిత్రల పెండ్లికి ఒక అవరోధం ఏర్పడింది.

హర్ష తండ్రి కలెక్టరాఫీసులో గుమాస్తా. ఒక్కడే కొడుకు కాబట్టి అప్పోసప్పో చేసి ఎమ్మే చదివించగలిగాడు. వెంటనేవుద్యోగం రావడమంటే మాటలుగాదు. ఉద్యోగం దొరికేటంత వరకూ తండ్రి ప్రాపకంలోనే బ్రతకాలి అప్పుడప్పుడే పెళ్ళి మాట తలపెట్టడం- తానె దూరను సందులేదు మెడకోడో లన్నట్టుంటుంది. అందుకోసం మిత్రవిందను కొద్దిరోజులు ఆగమన్నాడు హర్ష

మిత్రవింద తండ్రి తిరుపతి యాభైమైళ్ళ దూరంలో వున్న ఓకు గ్రామంలో పెద్దరైతు. ఆమె నలుగు రన్నదమ్ముల మధ్య పుట్టిన ఏకైక కుమార్తె. పెద్దన్నలిద్దరూ బాగా చదువుకొని మంచి వుద్యోగాల్లో వున్నారు. తమ్ముళ్ళలో ఒకడు చదువు ఒంటబట్టక పోవడంతోవ్యవసాయంలోకి దిగేశాడు. యింకో తమ్ముడు యింటరుచదువుతున్నాడు మిత్రవింద బి.ఏలోకి చేరినప్పుడే పెళ్ళి గొడవ మొదలెట్టాడు ఆమె తండ్రి. అన్నల ప్రోత్సాహంతో పట్టు బట్టి ఎలాగో ఎమ్మే పూర్తి చేయగలిగింది ఆనరికే అన్నలిద్దరూ యిద్దరు ముగ్గురు సలక్షణమైన వరుల్ని వెతికి పెట్టారు. ఇంట్లో పెళ్ళాడమని ఒకటేపోరు. కాదనడానికి సరయిన కారణం చెప్ప లేక పోయింది మిత్రవింద. తన పరిస్థితినంతా వివరంగా వ్రాసి వుత్తరం పోస్టు చేసే, మరికొద్ది రోజులెలాగైనా ఓపిక పట్టమని వుత్తరం వ్రాశాడు హర్ష. ఈ పోరాటంలో ఆమె ఓడిపోయింది. దాదాపు ఆరు నెలలు అతడు చెప్పినట్టుగానే ఓపిక పట్టిన ఆమె ధైర్యం చివరకు నన్నగిల్లింది. చివరకోనాడు మిత్రవింద పెళ్ళిపత్రిక హర్షాను చేరింది.

ఆమె పైన అతడికెంతో కోపం వచ్చింది. ఆమె వ్రాసిన వుత్తరాలు కాల్చిపారేసి కాస్సేపు కసి తీర్చుకున్నట్టుగా భావించాడు. సినిమాల ప్రభావంతో కొద్ది రోజులు గడ్డం పెంచుకొని. మాసిన బట్టలేసుకుని సిగరెటు కాల్చిపారేశాడు ఉద్యోగం దొరక్కపోవడంతో కొడుకు దిగులు పడి పోయాడని అనుకున్నారు అతడి తలిదండ్రులు.

చివరికి తానే విసిగి పోయినట్టుగా హర్షాకు వుద్యోగంవచ్చింది. నిజామాబాదులోని జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్‌గా ఆర్డర్సు అందాయి. వెళ్ళి జాయినయ్యాడు వెంటనే ఆవిషయం మిత్రకు తెలియజేయాలనిపించింది. అడ్రస్సు ఏమిటన్న సందేహం వచ్చింది. పెళ్ళి పత్రికకోసం వెదికాడు. దొరకలేదు. వరుడి పేరు, అతడి వుద్యోగం వగైరాలు గురుకు తెచ్చు కున్నాడు చూచాయగా ఏదో గురుకువచ్చింది అదికరెకు అడ్రస్సన్న నమ్మకం లేదు. అయినా 'నాకుద్యోగం వచ్చింది' అంటూ టెలిగ్రాంలా వుత్తరంలో ఏకైక వాక్యంవ్రాసి. తప్పులతడక అడ్రస్సువ్రాసి పోస్టు చేశాడు ఆ వుత్తరం ఆమెకు చేరకపోయినా కసి తీరినటుగా భావించాడు

బాధ కొంచెంవిజృంభిసే కోపంగా మారుతుంది

అతడి కోపం వెనుక మరవలేక పోతున్న జ్ఞాపకాలు, అనుభూతులు గురు కొస్తూనే వున్నాయి.

దాదాపు అయిదు సంవత్సరాల తరువాత తిరుపతి కొచ్చాడు హర్షవరన్.

బస్సు దిగుతూనే మిత్రవిందతో మాటాడుతున్న అనుభూతికలిగింది అతడికి. కానీ కపిలతీర్థం వెళ్ళాలన్న కోరిక తీరడానికి తరువాత రెండు రోజులు పట్టింది

జలపాతపు హోరును చూస్తున్న హర్ష కళ్ళను ఓ రోజా రంగు చీర ఆకర్షించింది. ఉలిక్కిపడి అటు వైపుకు చూశాడు. ఆవిడ మిత్రవంద గాదు తనలోతానే నవ్వుకున్నాడు. ఏదో పిచ్చి భ్రమ.

పైకి లేచాడు హర్ష.

వెనక్కు తిరిగి బయటకు రాబోయాడు.

'గుడికొచ్చిదర్శనంచేసుకోకుండా పోతారా?' అన్న మిత్రవింద మాటలు గురుకొచ్చాయి. గుడిలోకి వెళ్లబోయేముందు మిత్రవిందపుట్టిన రోజున స్నేహితురాళ్లతోకలసి తన కోసం వెయిట్ చేస్తూ వుండిన పిట్టగోడ కనిపించింది. వెళ్ళి అక్కడ కూర్చున్నాడు. గోడకు రంగులు వెలిసిపోయివున్నాయి. అది మినహా మరేమీ మార్పులులేవు. పైకిలేచి ఆ చోటుకేసి ఆత్మీయతతో చూస్తూ గుడిలోకి నడిచాడు

రష్ అంతగాలేదు.

గర్భగుడి మూసివుంది. కారణమడిగితే 'రిపేరు జరుగుతోంది. అంతవరకూ ప్రక్కన చిన్నగుడిలో దేవుడి ప్రతిరూపం వుంచారు వెళ్ళి దర్శనం చేసుకోండి' అన్నాడు పూజారి.

దర్శనం చేసుకొని బయటికి వచ్చాడు.


ప్రసాదంగా కొబ్బరి ముక్క యిచ్చేది మిత్ర

గుడిలోకి మళ్ళీ వెళ్లి "ప్రసాదం కావాలి స్వామీ!" అన్నాడు పూజారితో

అతగాడు హర్షకేసి ఓసారి చూసి చిన్న కొబ్బరి ముక్క తీసిచ్చాడు. దాన్నికళ్ళకద్దుకుని తింటూబయటి కొచ్చాడు

జాగ్రత్త

-రమణబాబు



దర్శనంచేసుకున్న వెంటనే వెళ్ళిపోగూడదట! కాస్సేపు కూర్చుని వెళ్ళాలని చెప్పేది మిత్ర కాస్సేపు కూర్చున్నాడు.

వాచీకేసి చూశాడు. నాలుగున్నర దాటింది.

'అయ్యో! లేవండి. లేవండి! యింకా టౌను కెళ్ళాలి. కొంచెం షాపింగుంది. అదయిన తరువాత హాస్టలుకెళ్ళాలి. ఆరుకంతా వెళ్ళకపోతే మా వార్డెను చంపేస్తుంది' అనేది మిత్ర.

పైకిలేచాడు. ప్రతి అయిదారడుగులకూ ఓసారి తిరిగిచూస్తూ తన పెన్నిధినంతా అక్కడే వదిలి వెడుతున్నంతబాధ కళ్ళలో ప్రతిఫలిస్తుండగా ముందుకునడిచాడు కొబ్బరికాయల అంగడిదగ్గర తన చెప్పులు తొడుక్కున్నాడు.

'బజారుదాకా నడవలేను బాబూ! రిక్షాఎక్కుదాం' అనేది మిత్రవింద

"అలాగేలే! కాస్త దూరం సరదాగా నడుద్దాం! తరువాత అలా గే వెడదాం!' అనేవాడు తాను. ఆవిడ తప్పనిసరిగా కాసదూరం నడిచేది.

జేబులోంచీ సిగరెట్టుతీసి వెలిగించాడు. ఒకసారి వెనక్కు తిరిగి చూశాడు. కపిలతీర్థం తన కేసి జాలిగాచూస్తున్నటుగా అనిపించింది. అంత అనుభూతిని భరించలేననిపించింది. రిక్షాను కేకేసి ఎక్కి కూర్చున్నాడు.

"ఎక్కడికండీ?" అడిగాడు రిక్షావాలా.

"బజారుకు తీసుకెళ్ళు" అనేశాడు.

సిగరెట్టు ఒకదమ్ము లాగాడు

'సిగరెట్టు తాగేవాళ్ళంటే నాకసహ్యం' అనేది మిత్రవింద. అప్పుడు తాను సిగరెట్టు తాకనైనా తాకేవాడుగాడు. నేడు చైన్‌స్మోకర్ ఆమెపైన కసితీర్చు కుంటున్నటుగా మరోదమ్ము లాగాడు. అంతలో ఎందుకో మనసు మారిపోయింది సగమైనా కాల్చని సిగరెట్టును అవతలికి గిరవాటేశాడు కళ్ళుమూసుకున్నాడు.

ఏపుట్టలో ఏపాముందో త్రవ్వి చూస్తే తెలుస్తుంది. అలాగే ప్రతి వ్యక్తి గత చరిత్రనంతా వెదికిచూస్తే ఓగాధ వెలుపలికి రాక తప్పదు.

ఒకమ్మాయి, ఒక అబ్బాయి ప్రేమించుకోవడం- పెళ్ళిచేసుకునే ధైర్యం లేక విడిపోవడం- గత జ్ఞాపకాల్లో పసిగిపోవడం- ఏముందీ కథలో?- తన ప్రేమకథలో స్పెషాలిటీ ఏమీలేదు- అనుకుంటూ నవ్వుకున్నాడు హర్ష.

రిక్షా బజారులోకి వచ్చింది.

"ఎక్కడాప మంటారుసార్?" అన్నాడు రిక్షావాలా.


"నేనా? నేనా?" అంటూ బయటికిచూశాడు. రిక్షా డీలక్సు హొటలు ముందుంది.

"ఇక్కడేదిగుతాను" అంటూ దిగేసి రిక్షావాడికి డబ్బులిచ్చేశాడు

ఎప్పుడు షాపింగుకు వచ్చినా మిత్రవిందను బలవంతంగా భీమాస్ హొటల్‌కు లాక్కెళ్ళేవాడు. ఆమె వద్దని మొత్తుకుంటున్నా అన్నీ ఆర్డరిచ్చి తెప్పించేవాడు.

ఎదురుగా భీమాస్ ఆనాడెలా వుందో, ఈనాడూ అలాగేవుంది.

చూస్తున్నా -కాటూరి




లోపలకు నడచాడు. ఎయిర్‌కండీషను రూము కెప్పుడెళ్ళినా కుడివేపు కార్నరుసీటులోనే కూర్చోవాలని పట్టుపట్టేది మిత్ర. ఆ సీటువైపు నడచాడు. ఆమె కూర్చున్నవైపు సీటు కాళీగానే వుంది. ఇటువైపున ఎవరో ఒక వనిత ఆసీనురాలైవుంది. 'ఎక్స్క్యూజ్‌మీ .... ఆసీటు నాది' అంటూ మర్యాదగానే తరిమేద్దామనిపించింది. అయినా ఆసీటు తన సొంతమేమిటి? వెళ్ళి ఎదురుగా కూర్చున్నాడు.

కుషన్ సీట్లకున్న కవర్లుమాత్రం మారాయి ఎయిర్ కండీషనన్న పేరేగానీ, దాన్ని ఆన్ జేసినటులేదు. లోపలంతా ఖరీదయిన బ్రాందీరంగులాంటి లేతచీకటి వ్యాపించుకొని వుంది

ఎదురుగా చూచాడు. మరెక్కడా సమయం దొరకలేదేమో- ఆవిడ యిప్పుడుగూడా సీరియస్‌గా చదువుకుంటోంది. మొహానికడ్డంగా పత్రిక .. ఆమెను పరిశీలించే ధ్యానలో అతడిప్పుడు లేడు

బేరర్ వచ్చి ఏంకావాలన్నటుగా చూశాడు.

ఏమున్నా యన్నాడు

అతగాడు దండకం వల్లించాడు

మసాలాదోస మిత్రకెంతో యిష్టం. అదే తీసుకరమ్మన్నాడు.

బేరర్ వెళ్ళిపోయాక తలపైకెత్తాడు. ఉలిక్కిపడ్డాడు. కళ్ళు నులుముకున్నాడు కళ్ళజోడు తీసి తుడిచాడు చివరకు దిగ్భ్రాంతుడై అలాగే చూడసాగాడు.

కట్టుకున్నది ఆకాశం రంగుచీర అదేరంగు జాకెట్టు ... మెడచుట్టూ జాకెటుపైన తెల్లటి పూల డిజైను కుట్టివుంది ... ముద్దమందారంలా కాంతులీనే ముఖం.... మెడలో తెల్లటి ముత్యాలహారం... ఆమె కళ్ళల్లోనూ అతడి కళ్ళలోని దిగ్భ్రాంతే చోటు చేసుకొని వుంది... ఆమె మిత్రవింద

ఇద్దరిమధ్యా దాదాపు అలాంటి నిశ్శబ్దమే అయిదు నిముషాలసేపు రాజ్యమేలింది

మొదట తేరుకున్నది మిత్రవిందే!

"బాగున్నావా హర్షా!" అంది ఆ కంఠంలో యింకా ఆప్యాయత మాత్రం తగ్గిపోలేదు

బావున్నానన్నటు తలవూపాడు

'ఏమిటలా చూస్తున్నావ్. మాటాడవేం? నేను బాగున్నానోలేదో అడగవేనా అడగవేం?" అంది చిరునవ్వును పెదవులపైకిలాక్కొని



భూతం

"రంగనాథం గార్ని కలిశావా?" అడిగాడు రావు

"కలిసాను" అన్నాడు రవి

"ఏమన్నారు?" అడిగాడు రావు

"పోయి ఆ భూతంగాడ్నే అడుగు అన్నారు.

"అడిగావా?"

"అడగాలనేగా మీ దగ్గర కొచ్చింది" అన్నాడు రవి రకీల్న.

-సునంద (సికింద్రాబాద్)

"చూసుండగా తెలియడంలేదేమిటి?"

"ఏమని తెలుస్తోంది?

"బావున్నావని .."

"మీవారు రాలేదేమిటి? ఒంటరిగా వచ్చావా?" అన్నాడు కాస తేరుకొని.

"చూసుంటే తెలియడంలేదా? ఒంటరిగానే వచ్చాను"

బేరర్ రెండు ప్లేట్లలో మసాలా దోస తీసుకొచ్చి ముందుపెటి వెళ్ళాడు.

"నువ్వు మసాలా దోసె ఆర్డరిచ్చావా?" అన్నాడు

ఆమె తల వూపింది

తింటూ ప్రశ్నించింది "ఒంటరిగానే వచ్చావేమిటి? మీ ఆవిడను తీసుకరాలేకపోయావా?" అని.

"పెళ్ళిగాకపోయినా ఎవర్నో ఒకర్ని నాతో తీసుకొదామనే అనుకున్నాను. కానీ నాతో వచ్చేవాళ్ళెవరూలేరూ .. " అన్నాడు.

"అదేమిటి నీకు పెళ్ళి .. ?"

"కాలేదు...."

"కాలేదా? చేసుకోలేదా ?"

"ఎలాగైనా ఒకటేగా!"

"ఎందుకు చేసుకోలేదు?"

"మానసికంగా ఓ సారి పెళ్ళయిపోయింది. అందుకని...."

"బలేవాడివే! సినిమారచయితగా ట్రైచేయకూడదూ? బాగా షైనయ్యేవాడివి" అంటూ నవ్వింది

"నేనంటే నీకెప్పుడూ నవ్వులాటేగా!" అన్నాడుముఖంచిట్లించుకుంటూ.



నేర్పిన డీ ?

ఓ అమ్మాయి పాటకచేరీ చేస్తోంది. ఆ పాట వినలేక కోదండ రామయ్య అనే సంగీత ప్రియుడు "ఎవరండీ ఈ అమ్మాయి? గాడిదలా పాడుతోంది?" అన్నాడు.

"మా చెల్లెలండి" అన్నాడు ప్రక్కతను.

"ఆమె దేం తప్పులేదండి. నేర్పిన గాడిదననాలి" అని సర్దుకున్నాడు

"ఆమెకు నేర్పింది మా నాన్నే!" అన్నాడు మరో ప్రక్కతను.

"అయనదీ ఏం తప్పులేదు ఆయనకు నేర్పిన గాడిదననాలి" మళ్లీ సర్దుకున్నాడు కోదండ రామయ్య

"మానాన్న గురువు కోదండ రామయ్య లెండి" అన్నాడతను. అంతే! కోదండ రామయ్య అక్కడలేడు.

-ఎస్. ప్రకాష్ (ధర్మపురి

"లేకపోతే ఆ మాటేమిటి? మానసికమైన పెళ్ళిళ్ళతో తృప్తిపడేవాడు ఈ భూప్రపంచంలో లేనే లేడు...

అతడు మాట్లాడలేదు.

"అన్నట్టు ఏంవుద్యోగం చేస్తున్నావు?"

తలెత్తి సూటిగా చూశాడు. ఆమె కళ్ళలో నిజాయితీవుంది. సందేహం లేదు. ఆ వుత్తరం ఆమెను చేరివుండదు.

"నిజామాబాదులో లెక్చరర్"

"గుడ్ ... నీ మనస్తత్వానికి సరిపోయే జాబ్ అదే! అక్కడయితే వయసొచ్చీరాని పిలలతో సినిమాడెలాగు చెప్పుకోవచ్చు...." మళ్ళీ నవ్వేసింది

"మళ్ళీ ఎందుకలా నవ్వుతావ్!" ఉక్రోషంగా అన్నాడు.

"నీకు కోపం వచ్చినట్టుంది పోనీలేబాబూ! ఇంతకూ నీకు నిజంగానే పెళ్ళిగాలేదా చెప్పు ?"

"నాసంగతి తరువాత....ముందు నీ గురించి చెప్పు"

"నా సంగతి ఏంకావాలో అడుగుతుచ. తప్పకుండా చెప్పేస్తాను ...."

"మీ ఆయనెక్కడ?"

"నీ ప్రశ్న సూటిగాలేదు. మా ఆయన పేరు మోహనరావు. శ్రీశైలంలో యింజనీరు. మొక్కుబడి తీర్చుకోవడం కోసం వారం రోజులక్రితమిక్కడికొచ్చాం ... దైవదర్శనం నాలుగురోజులక్రితమే ముగించుకొని తిరుమలనుంచీ తిరుపతి కొచ్చేశాం. ఇక్కడ మావారి ఫ్రెండొకరున్నారు వాళ్ళింట్లో వున్నాం. ఈరోజు మావారూ, అయన ఫ్రెండూ ఎక్కడికో వెళ్ళారు. నా కింటి దగ్గర ఏమీ తోచలేదు... తిరుపతి ఎంతమారిందో చూడాలనిపించింది. పాపను, బాబును యింటి దగ్గర వదలిపెటివచ్చాను. అన్నట్టు మా కిద్దరు బిడ్డలు. ఒక పాప-పేరు మాధవి. ఒక బాబు-పేరు కృష్ణ. అంతటితో ఫుల్‌స్టాప్ :: చాలా..."

చాలన్నట్టుగా తలవూపాడు.

"మీ ఆయన నిన్ను బాగాచూసుకుంటారా?" ...

"అదేమిటలా అడుగుతావు బాగానేచూసుకుంటారు...."

"జంగా"

అమెనవ్వేసింది "నీధోరణి చాలా బాగావుంది. భార్యను భర్త ఎలాచూసుకోవాలో అలాగే చూసుకుంటారు"

"నువ్వంటే యిష్టమేనా?

"నీ ప్రశ్నలు విడూరంగా వున్నాయి హర్షా! క్షణం క్షణం యాంత్రికంగా మారిపోతున్న యీ ప్రపంచంలో భార్యాభర్తల మధ్య తప్ప మరెక్కడా ప్రేమ వుండదని నానమ్మకం.... ఉన్నా అది అశాశ్వతం..."

హర్ష తినడం ముగించి వెనక్కు మళ్ళాడు.

"అయితే నీకిప్పుడు నేనంటేఏమీ లేదా?" అన్నాడు సూటిగా చూస్తూ.

"ఎందుకు లేదు ? నాకు కాలేజీ జీవితాన్ని తలుచుకున్నప్పుడల్లా గుర్తుకొచ్చే మొదటి వ్యక్తివి నువ్వే అసలు మొదట పెళ్ళి చేసుకోడానికి నేనూ ఒప్పుకోలేదు. కానీజీవితంలో సర్దుబాటు తప్పదు. అనుకున్నవన్నీ జరగవు. జరిగేవి ఆగవు. మరెందుకిలా కాలచక్రాన్ని వెనక్కుతిప్పాలనే ఆవేశం ?...."

అతడు కిముక్కు మన లేదు.

"చూడు హర్షా ! మన మిద్దరం ప్రేమించు కొనివుండొచ్చు. అది ఫలించలేదు యింకో వ్యక్తిని పెళ్ళాడ వలసి వచ్చింది. ఇక జీవితంలో సరుబాటు తప్పదు. మా ఆయనకు నేనంటే ఎంతో యిష్టం, నేను నీలా జీవితంతో రాజీ రాడలేదు తల ఒంచాను. సుఖపడుతున్నాను నిజానికి సినిమాలోనూ, నవలల్లోనూ కనిపించే పిచ్చి ప్రేమ ఎక్కడా వుండదు...."

బేరర్ వచ్చాడు. హర్ష కాఫీలు ఆర్డరిచ్చాడు.

కాఫీతాగుతూఅంది మిత్రవింద: "పిచ్చి పిచ్చి భ్రమల్లో పడకుండా పెళ్ళి చేసుకో హర్షా!"

అతడు మాటాడలేదు.

కాఫీ ముగించగానే సిగరెటు వెలిగించాడు.

బేరర్ బిలు తెచ్చాడు.

అతనే బిలు చెలించాడు. ఆమె ఎదురు చెప్పలేదు.

"రిక్షా వెడతాను...." అంది.

రిక్షాను కేకేశాడు.

ఆమె ఎక్కి కూచొంది. ఎక్కడికెళ్ళాలో రిక్షావాడికి చెప్పింది.

డబ్బులు తానే ముందుగా రిక్షావాడికిచ్చేశాడు.

ఆమె ఒదనలేదు.

హర్ష ఏదో చెప్పడానికె పెదవులు విప్పాడు. కాని మాటలు పెగల లేదు అప్పటికే రిక్షా పరిగెడుతోంది.

అతడి మనస్సంతా శూన్యంగా వుంది.

నడవసాగాడు.

"ఏమండీ! యిదే మనగది!...."

ఉలిక్కిపడి ఆగిపోయాడు.

"ఏమిటా పరధ్యానం ? అంది శాంతలక్ష్మి చిరునవ్వునవ్వుతూ

గదిలోకి నడచాడు.

"పాప మీకోసం నాలుగెదు సార్లు అడిగింది. ఇంతకూ ఎందాకా వెళ్ళారు మీరు? గదిలో ఒంటరిగా ఎంతసేపుండను. ఒకటే బోరు...." అంటూ పాపనందించింది.

పాపనెత్తుకుని కుర్చీపైన కూర్చున్నాడు.

అక్షణంలో సర్వప్రపంచమూ మిథ్యగానూ తానూ తనభార్యా, పాపమాత్రం సత్యంగానూ అతడికనిపించింది.

'జీవితంలో సర్దుబాటు తప్పదు హర్షా ప్రేమలో గూడా సరుబాటు తప్పదు అన్న మిత్రవిందమాటలు గుర్తుకొచ్చాయి.

తాను నిజం చెప్పేసి వుంటే బావుండేదనిపించింది. ఇలా అబద్దాలు చెప్పి ఆమె మీద పగతీర్చుకున్నట్టుగా భావించడం పొరబాటనిపించింది ఉత్తరంలో అన్నీ వివరంగా వ్రాయాలని అనుకున్నాడు.

జేబు తడిమి చూసుకున్నాడు.

మిత్ర వింద వ్రాసిచ్చిన అడ్రసు కాగితం జేబులో లేదు... ✻

త్వరలో

వస్తోంది!

ఆంధ్రభూమి

సచిత్ర

మాసపత్రిక

ఏజెంట్లు

త్వరపడండి

